
ఆంధ్రజ్యోతి



ANDHRAJYOTHY
జయశంకర్
భూపాలపల్లి
5
ములుగు
శనివారం 6 జనవరి 2024

టార్గెట్ పది

- జిల్లాలో 123 పాఠశాలలు.. 3,528 మంది విద్యార్థులు..
- 5వ స్థానం నుంచి ప్రథమ స్థానంలో నిలిపేందుకు ప్రయత్నం
- ఎంఈవోలు, ఏఎంవో పర్యవేక్షణలో ప్రత్యేక తరగతులు



ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న దృశ్యం

భూపాలపల్లిటౌన్, జనవరి 5: పదవ తరగతిలో ఉత్తీర్ణత శాతాన్ని వందకు పెంచేందుకు 'లక్ష్య' సాధన పెట్టుకుని విద్యాశాఖ అధికారులు తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు. దీనికోసం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. జిల్లాలో 123 పాఠశాలలు ఉండగా, 3,528 మంది విద్యార్థులు విద్య నభ్యసిస్తున్నారు. గత విద్యా సంవత్సరంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్థానం 5 కాగా, ఇప్పుడు ప్రథమ స్థానంలో నిలిపేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. దీనికోసం గత నవంబరు 6 నుంచి ప్రత్యేక తరగతులను ప్రారంభించారు.

జిల్లాలో 123 పాఠశాలలు..

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 123 పాఠశాలలు ఉండగా అందులో 3,528 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఇందులో 1,755 మంది బాలికలు, 1,773 మంది బాలురు ఉన్నారు. జిల్లాలో 69 జడ్పీహెచ్ఎస్‌లు ఉండగా 1,186 మంది విద్యార్థులున్నారు. అలాగే 11 కేజీబీవీలు ఉండగా 411 మంది విద్యార్థులున్నారు. 6 మోడల్ స్కూల్స్‌లో 427 మంది విద్యార్థులు, మహాత్మాజ్యోతిబా పూలే పాఠశాలలు మూడు ఉండగా 229 మంది, ఒక మైనారిటీ పాఠశాల ఉండగా 62 మంది, టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్‌లు 2 ఉండగా 148 మంది, టీటీడబ్ల్యూఆర్ఎస్‌లు 2 ఉండగా 168 మంది, ఆశ్రమ పాఠశాలలో 61 మంది, 26 ప్రైవేటు పాఠశాలల్లో 836 మంది విద్యార్థులు ఉన్నారు.

రోజుకు రెండు గంటలు..

పదవ తరగతి విద్యార్థులు పదిలో పది జీపీఏ, వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా విద్యాశాఖ అధికారులు కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా రోజుకు రెండు గంటలు ప్రత్యేక తరగతులు నిర్వహించారు. గత నవంబరు 6 నుంచి ప్రారంభమైన ప్రత్యేక తరగతులు జనవరి 1వ తేదీ వరకు జరిగాయి. ఉదయం 8.30 గంటల నుంచి 9.30 గంటల వరకు, సాయంత్రం 4.30 గంటల నుంచి 5.30 గంటల వరకు తరగతులు నిర్వహించారు. అంటే.. రోజుకు రెండు గంటలు తరగతులు నిర్వహిస్తున్నారు. ఇందులో ఒక్కో విషయంపై సంబంధిత ఉపాధ్యాయులు పూర్తిగా అవగాహన కల్పిస్తున్నారు. విద్యార్థులను బృందాలుగా ఏర్పాటు చేసి విషయంపై పట్టు సాధించేలా చేస్తున్నారు. ఎవరైనా ఉపాధ్యాయుడు సెలవుపై వెళితే.. ఆయన స్థానంలో మరో ఉపాధ్యాయుడిని నియమించి తరగతులు నిర్వహించారు.

వారం వారం పరీక్షలు..

చేసిన బోధనను గురించి విద్యార్థుల్లో పట్టు ఉందా.. లేదా..? అనే విషయాన్ని తెలుసుకునేందుకు గాను వారం వారం పరీక్షలు నిర్వహిస్తున్నారు. సాధారణ పరీక్షలతో పాటు ప్రాక్టీసు పరీక్షను, ప్రీఫైనల్ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పునఃశ్చరణ తరగతులను పర్యవేక్షిస్తున్నారు. ఈ పరీక్షల ఆధారంగా విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించి వారిని మరింత మెరుగుపడేలా చేస్తున్నామని పరీక్షల విభాగాధికారి ఒంటేరు చంద్రశేఖర్ తెలిపారు.

ఎంఈవోలు, ఏఎంవో పర్యవేక్షణ

జిల్లాలో 11 మండలాలు ఉండగా నలుగురు ఎంఈవోలను నియమించారు. అయితే ప్రత్యేక తరగతుల పర్యవేక్షణ కోసం ఈ నలుగురు ఎంఈవోలు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. తరగతుల నిర్వహణ, ఫలితాలు ఎలా ఉన్నాయనే అంశంపై ఎప్పటికప్పుడు సంబంధిత ప్రధానోపాధ్యాయులతో చర్చిస్తున్నారు. ఈసారి ఎలాగైనా వందశాతం ఫలితాలను తీసుకురావాలని ఆదేశాలు జారీ చేస్తున్నారు.

ప్రథమ ర్యాంకు కోసమే ప్రయత్నం..
- రామ్‌కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి



ఈసారి జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు 10వ తరగతిలో రాష్ట్రంలోనే ప్రథమ ర్యాంకు వచ్చేలా కృషి చేస్తున్నాం. దీని కోసం ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నాం. ఎప్పటికప్పుడు పరీక్షలను నిర్వహిస్తూ ఫలితాలను పరిశీలిస్తున్నాం. ఉత్తమ ఫలితాలు సాధించడానికి అందరం కలిసికట్టుగా కృషి చేస్తున్నాం.

పుట్టిన ఊరి రుణం తీర్చుకుంటా

- మంత్రినైనా మీ బిడ్డనే..
- సీతక్కకు స్వగ్రామంలో ఘన స్వాగతం
- పూలదండలు, శాలువాలతో సన్మానించిన జగ్గన్నపేట వాసులు



సన్మాన కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి సీతక్క



తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకుంటున్న మంత్రి సీతక్క

ములుగు, జనవరి 5: తనకు జన్మనిచ్చి ఎదుగుదలకు ఊతమిచ్చిన జగ్గన్నపేట గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటానని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క) అన్నారు. రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి శుక్రవారం ములుగు మండలంలోని స్వగ్రామానికి వెళ్లారు. అభిమాన నాయకురాలికి గ్రామస్తులు ఎదురేగి స్వాగతం పలికారు. ఆరాధ్య దైవమైన పుట్టమల్లన్నను దర్శించుకున్న సీతక్క నేరుగా తన ఇంటికి వెళ్లి తల్లిదండ్రులు సమ్మక్క-సమ్మయ్యల ఆశీర్వాదం తీసుకున్నారు. తన సోదరుడు సాంబయ్య సమాధిని సందర్శించి నివాళులు అర్పించారు. ఆతర్వాత గ్రామస్థులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన సభలో సీతక్క పాల్గొన్నారు. పూలమాలలు శాలువాలతో సీతక్కను గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. చిన్ననాటి స్నేహితులు, ఆత్మీయులను సీతక్క పలకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తాను మంత్రిగా ఎదిగినా ఎప్పుడూ మీ ఆడబిడ్డనేనని అన్నారు. మీరు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా జగ్గన్నపేట గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని అన్నారు. మూడుసార్లు తనను ఎమ్మెల్యేగా గెలిపించిన ములుగు నియోజకవర్గాన్ని ప్రగతిలో ముందువరుసలో నిలబెడతానని, కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రతీ అర్హుడికి చేరువ చేస్తానని తెలిపారు. సంక్షేమ, అభివృద్ధి పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తానని, అన్నివర్గాల అభ్యున్నతే ధ్యేయంగా పని చేస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కూచన రవళిరెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి సూర్య, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపెల్లి రాజేందర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రవిచందర్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు రేగ కళ్యాణి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి, పార్టీ ములుగు మండల అధ్యక్షుడు ఎమ్డీ.చాంద్‌పాషా, జగ్గన్నపేట ఉపసర్పంచ్ సదానందం, నాయకులు నూనేటి శ్యామ్, అర్రెం వెంకన్న, ఇర్సవడ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

భూపాలపల్లి, ములుగు కలెక్టర్లు భవేష్ మిశ్రా, ఇలా త్రిపాఠి

వివరాలు 8వ పేజీలో...

పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

జిల్లా నూతన ఎస్పీ శబరీశ్



పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్పీ శబరీశ్

ములుగు, జనవరి 5 : పోలీసు అధికారులు, సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా పని చేయాలని ములుగు జిల్లా ఎస్పీ పి.శబరీశ్ అన్నారు. మేడ్చల్ నుంచి బదిలీపై వచ్చిన ఆయన శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. అంతకు ముందు గట్టమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఆలయ పూజారులు ఆయనచే సంప్రదాయ పూజలు చేయించారు. జిల్లా పోలీసు కార్యాలయం వద్ద ఓఎస్డీ అశోక్‌కుమార్ ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. విధుల్లో చేరిన అనంతరం జిల్లా పోలీసు అధికారులతో ఎస్పీ సమావేశమయ్యారు. ప్రతి పోలీసు ప్రజల కోసమే పని చేయాలని, శాంతిభద్రతలను కాపాడాలన్నారు. వివిధ సమస్యలతో వచ్చే ప్రజలకు ధైర్యం చెప్పాలని, వారి ఫిర్యాదులను తీసుకుని సత్వర న్యాయం జరిగేలా చూడాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై చర్యలు తప్పవని అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లా ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటానని, కింది స్థాయి అధికారులు స్పందించకపోతే తనను సంప్రదించాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పుతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పీ సంకీర్త్, ములుగు డీఎస్పీ రవీందర్, ఏఆర్ అదనపు ఎస్పీ సదానందం, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

ప్రాణం తీసిన ఉన్మాదం

- కన్నతల్లిని రోకలితో కొట్టి చంపిన కొడుకు
- అడ్డువచ్చిన మరో మహిళపైనా దాడి
- సైకో తీరుతో వణికిపోయిన తిరుమలగిరి గ్రామస్థులు
- నిందితుడిని బంధించిన చిన్నకోడెపాక ప్రజలు



హత్యకు గురైన కంచర్ల కుంట్ల హైమ (ఫైల్)



తాళ్లతో కట్టివేసి ఉన్న నిందితుడు రాజిరెడ్డి

రేగొండ, జనవరి 5 : మతి స్థిమితం తప్పిందో... ఉన్మాదమో తెలియదుగానీ అతడు.. తన కన్న తల్లినే దారుణంగా హత్య చేశాడు. అడ్డు వచ్చిన మరో మహిళపైనా దాడికి దిగాడు. తీవ్ర గాయాలతో ఆమె మృత్యువుతో పోరాడుతోంది. ఈ దారుణ ఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గురువారం అర్థరాత్రి చోటుచేసుకుంది. ఉన్మాది తీరుతో గ్రామస్థులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. తల్లిని చంపిన అనంతరం ఉన్మాది అక్కడి నుంచి పరారై మరో గ్రామంలో తిరుగుతుండగా గ్రామస్థులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. నవమాసాలు మోసి కనిపెంచిన తల్లిని కొడుకే కడతేర్చడం ప్రతీ ఒక్కరిని నివ్వెరపరిచింది.

కుటుంబ సభ్యులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన ప్రకారం.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన కంచర్లకుంట్ల మోహన్‌రెడ్డి-హైమ దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు రాజిరెడ్డి(42) భార్య సరితతో కలిసి వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇతని ఇద్దరు కుమారులు హనుమకొండలోని ప్రైవేటు పాఠశాలలో చదువుకుంటున్నారు.

అయితే రాజిరెడ్డి కొంతకాలంగా మానసిక రుగ్మతతో బాధపడుతూ అప్పుడప్పుడు భార్యతో గొడవ పడేవాడు. ఐదేళ్లుగా ఎలాంటి సమస్య లేకుండా ఉన్న రాజిరెడ్డి... గత పది రోజులుగా నిద్రపోకుండా గొడవ చేస్తూ తనకు శక్తి ఆవహించిందని చెప్పడం మొదలుపెట్టాడు. దీంతో అతనికి భార్య సరిత, తల్లి హైమ తాయత్తు కట్టించారు.

ఈ క్రమంలో గురువారం అర్థరాత్రి రాజిరెడ్డి మళ్లీ గొడవకు దిగాడు. తెల్లవారాక ఆస్పత్రికి వెళ్దామని పడుకోమని చెప్పగా 'నన్ను ఏం చేస్తున్నారు.. చంపుతారా..' అంటూ తల్లి, భార్యపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ దుర్భాషలాడాడు. దీంతో తల్లి హైమ, భార్య సరిత భయంతో ఎదురుగా ఉన్న తమ ఇంట్లోకి వెళ్లి పడుకున్నారు. అయితే రాజిరెడ్డి ఊరుకోకుండా బయటికి రాకపోతే ఇంట్లో ఉన్న పత్తి కాలబెడుతా అంటూ హెచ్చరించడంతో తల్లి బయటకు వచ్చింది. ఈ సమయంలో రాజిరెడ్డి పక్కనే ఉన్న రోకలి తీయడంతో తల్లి, భార్య చెరో వైపు పరిగెత్తారు. తొలుత తల్లి హైమ(60) తలపై విచక్షణ రహితంగా దాడి చేయగా, ఆమె తల భాగం మొత్తం ఛిద్రమై అక్కడికక్కడే మృతి చెందింది.

ఇదే సమయంలో పక్కింట్లో ఉన్న ఊకంటి జ్యోతి బయటకు వచ్చి అడ్డుకోబోగా ఆమెపై దాడి చేయడంతో తీవ్ర గాయాలతో కింద పడిపోయింది. నిందితుడి భార్య పారిపోయి చుట్టుపక్కల వారిని తీసుకువచ్చేలోగా 'ఇద్దరిని చంపేసిన.. ఎవరు వస్తారో రండి.. అందరిని చంపుతా..' అని రాజిరెడ్డి ముందుకు రావడంతో అందరూ భయంతో ఇళ్లల్లోకి వెళ్లిపోయారు. అనంతరం నిందితుడు రోకలితో పారిపోయాడు.

గ్రామస్థులు పోలీసులకు సమాచారం అందించడంతో సీఐ వేణుచందర్, ఐదుగురు ఎస్సైలు, పోలీసు సిబ్బందితో గ్రామానికి చేరుకున్నారు. గాయపడిన జ్యోతిని అంబులెన్సులో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. శుక్రవారం ఉదయం వరకు నిందితుడి కోసం గాలించారు.

కాగా, గోరికొత్తపల్లి మండలంలోని చిన్నకోడెపాకలో రాజిరెడ్డి అనుమానాస్పదంగా తిరుగుతుండగా గ్రామస్థులు పట్టుకుని కట్టేసి పోలీసులకు సమాచారం అందిచారు. ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి సిబ్బందితో చేరుకుని అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. డీఎస్పీ రాములు తిరుమలగిరిలోని సంఘటన స్థలాన్ని పరిశీలించి ప్రత్యక్ష సాక్షులు, కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

కాపాడబోయి ప్రాణాల మీదకు...



గాయపడ్డ ఊకంటి జ్యోతి (తిరుపతక్క)

పక్క ఇంట్లో గొడవ జరుగుతందని తెలిసి నిద్రలేచి బయటకు వచ్చి కాపాడబోయిన ఊకంటి జ్యోతి(బంధువు) ప్రాణాలకే ప్రమాదం ఏర్పడింది. రాజిరెడ్డి దాడిలో గాయపడ్డ జ్యోతి కోమాలోకి వెళ్లిపోగా హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. కాగా, రవీందర్‌రెడ్డి-జ్యోతి దంపతులు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. జ్యోతి చిన్న కుమారుడు పది నెలల క్రితం పరకాలలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సంవత్సరం లోపే ఈ ఘటన జరగడంతో బంధువులు, గ్రామస్తులు కన్నీరుమున్నీరు అయ్యారు.

బాలకార్మికులను గుర్తించాలి

బాలలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు

జిల్లా సంక్షేమ అధికారి ప్రేమలత



మాట్లాడుతున్న జిల్లా సంక్షేమ అధికారి ప్రేమలత

ములుగు కలెక్టరేట్, జనవరి 5 : జిల్లాలో ఆపరేషన్ స్మైల్-ఎక్స్ కార్యక్రమం ద్వారా జిల్లా బాలల పరిరక్షణ విభాగం, సీహెచ్ఎల్ సిబ్బంది, పోలీసు సిబ్బంది సమన్వయంచేసుకుని బాలకార్మికులను గుర్తించి బాలల న్యాయ చట్టం ప్రకారం వ్యవహరించాలని జిల్లా సంక్షేమ అధికారి ఈపీ.ప్రేమలత అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సఖి సెంటర్‌లో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమన్వయ సమావేశం జరగగా ఆమె పాల్గొని మాట్లాడారు. క్షేత్ర స్థాయిలో పాఠశాలలను సందర్శించాలని, బడిబయట ఉన్న బాలలను బాల కార్మికులుగా గుర్తించి వారిని బడిలో చేర్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పిల్లలు తమ హక్కులను స్వేచ్ఛగా అనుభవించేలా బాలల న్యాయ చట్టం-2014 రూపొందించిందని, మైనర్ బాలలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తప్పవన్నారు. ఇతర రాష్ట్రాల పిల్లలను గుర్తించినట్లయితే వారికి పునరావాసం కల్పించడం, అన్ని ఆధారాలు పరిశీలించిన అనంతరం పునరేకీకరణలో భాగంగా పిల్లలను తల్లిదండ్రులకు అప్పగించాలని అన్నారు. డీసీఆర్‌బీ సీఐ కమలాకర్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో రెస్క్యూలు చేస్తున్నప్పుడు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసు సిబ్బంది సహకరిస్తుందని అన్నారు.

డీసీపీవో ఓంకార్ మాట్లాడుతూ ఆపరేషన్ స్మైల్‌లో భాగంగా వివిధ షాపుల యజమానులు, రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఎవరైనా మైనర్ పిల్లలను పనిలో పెట్టుకుంటే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ కె.వసుధ, సహాయ కార్మిక అధికారి వినోద, ములుగు, ఏటూరునాగారం పోలీసు సబ్ డివిజన్ ఆపరేషన్ స్మైల్ ఇన్‌చార్జి ఎస్సైలు, డీసీపీయూ ప్రొటెక్షన్ ఆఫీసర్లు కృష్ణవేణి, హరికృష్ణ, సంజీవ, సీహెచ్ఎల్ కోఆర్డినేటర్ నరేష్, ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్లు, పార్కింగ్ స్థలాల పనులు త్వరగా పూర్తి చేయాలి

అధికారులకు కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశం

మేడారం జాతర ఏర్పాట్ల పరిశీలన



మేడారంలో పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

మేడారం, జనవరి 5 : మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర కోసం చేపట్టిన రోడ్లు, పార్కింగ్ స్థలాల పనులను ఫిబ్రవరి 1వ తేదీ లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. శుక్రవారం తాడ్వాయి మండలంలోని మేడారం పరిసరాల్లో కొనసాగుతున్న పనులను ఆమె అధికారులతో కలిసి పరిశీలించారు. పస్రా-మేడారం, మేడారం-భూపాలపల్లి, తాడ్వాయి-మేడారం రూట్లలో చేపట్టిన రోడ్ల మరమ్మతులను స్వయంగా పరిశీలించారు. ఆయా చోట్ల ఏర్పాటు చేస్తున్న పార్కింగ్ ప్రదేశాలు, చిలుకలగుట్ట, జంపన్నవాగు ప్రాంతాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న పార్కింగ్ ప్రదేశాలను కలెక్టర్ పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. జంపన్న వాగుపై ఊరట్టం వద్ద నిర్మిస్తున్న కాజ్‌వే పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. మేడారం, ఊరట్టంలోని గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో జాతర విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి వసతి ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ వెంట ఏటూరునాగారం ఐటీడీఏ పీవో అంకిత్, ఏపీవో వసంతరావు, ఈఈ ప్రేమలత, పీఆర్ ఈఈ అజయ్‌కుమార్, ఆయా ఇంజనీరింగ్ శాఖల డీఈలు రఘువీర్, చందర్, రవీందర్, స్టాటిస్టిక్ అధికారి రాజ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

కేయూలో కలకలం

- ఏసీబీ వలలో ఆడిట్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ కిష్టయ్య
- పాల బిల్లులు మంజూరు చేసేందుకు లంచం డిమాండ్
- విసిగి వేసారి ఏసీబీని ఆశ్రయించిన కాంట్రాక్టర్
- రూ.50వేలు లంచం తీసుకుంటుండగా పట్టివేత



ఏఆర్ కిష్టయ్యను విచారిస్తున్న ఏసీబీ అధికారులు, ఏసీబీకి పట్టుబడిన ఏఆర్ ఇష్టయ్య



హనుమకొండ క్రైం/ కేయూ క్యాంపస్, జనవరి 5 : కాకతీయ యూనివర్సిటీలోని ఆడిట్ విభాగంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న సిగసారపు కిష్టయ్య ఓ పాల కాంట్రాక్టర్ నుంచి రూ.50 వేలు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు అడ్డంగా దొరికిపోయాడు. శుక్రవారం ఉదయం 12గంటలకు కేయూలో పెండెం రాజేందర్ అనే వ్యక్తి నుంచి లంచం స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. వరంగల్ రేంజ్ ఏసీబీ డీఎస్పీ సాంబయ్య తెలిపిన వివరాల ప్రకారం..


వరంగల్ కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన పెండెం రాజేందర్ 15 ఏళ్లుగా కాకతీయ యూనివర్సిటీ పరిధిలో నడుస్తున్న మహిళలు, పురుషుల హాస్టళ్లలో పాలు, పెరుగు సరఫరా చేస్తున్నాడు. ఇందుకు ప్రతీ నెల కేయూ ఆడిట్ విభాగం నుంచి వచ్చే డబ్బులను తీసుకుంటాడు. ఈ క్రమంలో రెండేళ్లకు గానూ రూ.15లక్షల బిల్లులు రావాల్సి ఉంది. దీని కోసం రాజేందర్ పలుమార్లు అసిస్టెంట్ రిజిస్ట్రార్ కిష్టయ్యను కలిసి తనకు రావాల్సిన బిల్లులు ఇవ్వాలని కోరారు. అయినా కిష్టయ్య వినిపించుకోలేదు. బిల్లులు మంజూరు చేయాలంటే మొత్తంగా రూ.75వేలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేశాడు. దీంతో చేసేదేమీలేక రాజేందర్ ఒకసారి రూ.15వేలు, మరోసారి రూ.10వేలు ఆన్‌లైన్‌లో పంపించాడు. రెండు విడతల్లో రూ.25 వేలు ఇస్తానని, తర్వాత రూ.50వేలు ఇస్తానని ఒప్పుకున్నాడు. ఇద్దరి ఒప్పందం ప్రకారం గత నెల రెండుసార్లు ఆన్‌లైన్‌లో రూ.25వేలు పంపించగా రూ.8 లక్షల చెక్కును అప్పగించాడు. మిగతా రూ.7లక్షలకు రూ.50వేలు ముందుగానే ఇవ్వాలని ఒత్తిడి తెచ్చాడు. ఈ క్రమంలో రాజేందర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఏసీబీ అధికారుల సలహా మేరకు రూ.50వేలతో శుక్రవారం కేయూకు వెళ్లాడు. పరిపాలన విభాగం ఆడిట్ కార్యాలయంలో తెచ్చిన డబ్బును కిష్టయ్యకు అందించాడు. ఇంకేముంది.. అక్కడే మాటువేసి ఉన్న అవినీతి నిరోధక శాఖ అధికారులు మూకుమ్మడిగా దాడిచేశారు. నగదును స్వాధీనం చేసుకుని వారు అప్పటికే తెచ్చిన రసాయనాలలో పరీక్షించారు. నగదును స్వాధీనం చేసుకుని కిష్టయ్యను హైదరాబాద్‌లోని ఏసీబీ కార్యాలయానికి తరలించారు. విచారణ అనంతరం ఏసీబీ కోర్టులో హాజరుపరుస్తామని డీఎస్పీ సాంబయ్య తెలిపారు. ఈ దాడులలో అవినీతి నిరోధక శాఖ సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు శ్యాంసుందర్, కె.శ్రీనివాస్, నీలం రవిలతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

10 శాతం ఇస్తే బిల్లు చేస్తానన్నాడు..
- బాధితుడు రాజేందర్



పాలు, పెరుగు బిల్లుల కోసం కార్యాలయం చుట్టూ చెప్పులరిగేలా తిరిగాను. రూ.15లక్షల బిల్లులు చేయాలని అడిగితే 10 శాతం కావాలని డిమాండ్ చేశాడు. బతిమిలాడితే రూ.75వేలు ఒప్పుకున్నాడు. ముందుగా రూ.25వేలు ఇచ్చాను. కొంత బిల్లు చేశాడు. మిగతా డబ్బులకు తీవ్ర ఇబ్బందికి గురి చేశాడు. చివరికి కాళ్ల బేరానికి వెళ్లాను. కనికరించకుండా డబ్బులు డిమాండ్ చేశారు. దిక్కు తోచని స్థితిలో ఏసీబీని ఆశ్రయించాను.

సంక్రాంతి శుభాకాంక్షలతో
ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ (ఒక్క రోజు)
శాంతి 70ఎంఎం ఎ/సి - నారాయణగూడ (ఒక్క రోజు)

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	లక్ష్మీనరసింహ - మియాపూర్
ప్రెస్టీజ్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
అట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎస్‌2 నోవ - మల్లాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ	టివోలి - సికింద్రాబాద్
జిఎస్ఎమ్ - మదీనగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
నెక్లెస్ సత్వ - కవాడిగూడ	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	షా షహెన్‌షా - చింతల్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	మూవీమ్యాక్స్ - మౌలాలి
మంత్రామాల్ - అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్
సుధా - శాలిబండ	మరియు
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మీ అభిమాన థియేటర్లలో


సంక్రాంతి శుభాకాంక్షలతో
ఈనెల 13న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	లక్ష్మీనరసింహ - మియాపూర్
ప్రెస్టీజ్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
అట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎస్‌2 నోవ - మల్లాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ	టివోలి - సికింద్రాబాద్
జిఎస్ఎమ్ - మదీనగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
నెక్లెస్ సత్వ - కవాడిగూడ	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	షా షహెన్‌షా - చింతల్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	మూవీమ్యాక్స్ - మౌలాలి
మంత్రామాల్ - అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్
సుధా - శాలిబండ	మరియు
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మీ అభిమాన థియేటర్లలో

సంక్రాంతి శుభాకాంక్షలతో
ఈనెల 14న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	లక్ష్మీనరసింహ - మియాపూర్
ప్రెస్టీజ్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
అట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎస్‌2 నోవ - మల్లాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ	టివోలి - సికింద్రాబాద్
జిఎస్ఎమ్ - మదీనగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
నెక్లెస్ సత్వ - కవాడిగూడ	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	షా షహెన్‌షా - చింతల్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	మూవీమ్యాక్స్ - మౌలాలి
మంత్రామాల్ - అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్
సుధా - శాలిబండ	మరియు
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మీ అభిమాన థియేటర్లలో

సంక్రాంతి శుభాకాంక్షలతో
ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల

ADVANCE BOOKING ON 9TH



సప్తగిరి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND


అంజలి 70 - సికింద్రాబాద్	కుమార్ ఎ/సి - కాచిగూడ	విమల్ 70 - బాలానగర్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	జిఎస్ఎమ్ - మదీనగూడ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	నెక్లెస్ సత్వ - కవాడిగూడ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీనరసింహ - మియాపూర్
ఆర్.కె. - బంజారాహిల్స్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	మంత్రామాల్ - అత్తాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
గలేరియా - పంజాగుట్ట	సుధా - శాలిబండ	మూవీటైమ్ - అమీర్‌పేట
ఐకాన్ - హైటెక్‌సిటీ	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	టివోలి - సికింద్రాబాద్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీ ప్లానెట్ - కొంపల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ప్రెస్టీజ్‌మాల్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ రాధిక - కాప్రా	షా షహెన్‌షా - చింతల్
ఎస్‌2 నోవ - మల్లాపూర్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	మూవీమ్యాక్స్ - మౌలాలి
ఎం.పి మాల్ - కాచిగూడ		జె.పి.సినిమాస్ - చందానగర్

వెంకట్రామ - వరంగల్	ప్రతిమ - కరీంనగర్	పివిఆర్ ఎ/సి - నిజామాబాద్	దేవి 70ఎ/సి - జడ్చర్ల	జెమిని - మంచిర్యాల
ఎస్‌2 - వరంగల్	శ్రీనివాస - కరీంనగర్	సినిమాస్ - ఆర్మూర్	PVN 70 - నల్గొండ	[illegible] - మిర్యాలగూడ
శ్రీదేవి - హన్మకొండ	[illegible] - గోదావరిఖని	కిన్నెర 70 - కోరుట్ల	శ్రీనివాస - [illegible]	[illegible] - సూర్యాపేట
ఆనంద్ - భూపాలపల్లి	వెంకటేశ్వర - మంచిర్యాల	వెంకటరమణ - మెట్‌పల్లి	దేవి 70 - [illegible]	బిహెచ్ఇఎల్ 70 - కోదాడ
శాంతి 70 - మర్రిపెడ	సినీమ్యాక్స్ - నిజామాబాద్	భద్రాద్రి 70 - భువనగిరి	శ్రీనివాస - నర్సాపూర్	పార్థసారథి - కల్వకుర్తి
లక్ష్మీ 70 ఎ/సి - తొర్రూర్	సంగీత ఎ/సి - పెద్దపల్లి	[illegible] - మహబూబ్‌నగర్	శ్రీదేవి 70 - కొత్తకోట	వెంకటరమణ 70 - సిర్పూర్‌కాగజ్‌నగర్
పరమేశ్వరి - కొత్తగూడెం	శారద ఎ/సి - [illegible]	శ్రీకృష్ణ 70 - మహబూబ్‌నగర్	కమల 70ఎంఎం - భైంసా	మరియు
శాంతి 70 - పాల్వంచ	[illegible] 70 - జమ్మికుంట	వెంకటేశ్వర 70 - గద్వాల్	[illegible] - కోదాడ	మీ అభిమాన థియేటర్లలో
లక్ష్మీ - మహబూబాబాద్	గీతా - నిజామాబాద్	శ్రీమాధవి ఎ/సి - [illegible]	వెంకటేశ్వర - కోదాడ	

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

విజయవంతమైన 2వ వారం

తగ్గించిన టికెట్ రేట్లతో **డెవిల్** చూసి ఆనందించండి
సింగిల్ స్క్రీన్ టికెట్ రేటు - 150/-, మల్టీప్లెక్స్ రేటు - 175/- 250/-



సుదర్శన్ 35 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

అర్జున్ 70 - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
వెంకటరమణ/పద్మావతి కాంప్లెక్స్ - కాచిగూడ 11.30,6.15
లక్ష్మీకళ - మూసాపేట్ 11.30,2.50,6.30,9.45

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.35,1.10,4.30,7.10,10.40	ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 4.15,6.30,10.30	మంత్రామాల్ - అత్తాపూర్ 10.20,1.15,4.30,10.55
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.40,1.05,4.05,7.50,10.45	గలేరియా - పంజాగుట్ట 1.20,7.00,10.10	సుధా - శాలిబండ 3.55,11.00
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.50,2.30,5.35,8.15,11.15	ఐకాన్ - హైటెక్‌సిటీ 12.25,7.00,10.10	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.00,4.30,11.10
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.55,1.30,4.25,7.30,10.25	పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 12.30,7.40,10.50	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 12.30,3.45,10.40
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00,1.40,4.35,7.30,10.25	పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 4.15,7.40,10.50	మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 1.00,4.00,10.50
ఏషియన్ రాధిక - కాప్రా 10.40,1.35,4.20,7.35,10.20	ప్రెస్టీజ్‌మాల్ - గచ్చిబౌలి 11.10,1.10,7.40	మిరాజ్ సినిమాస్ - చందానగర్ 1.00,4.00,10.50
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.55,1.35,4.45,7.35,10.35	అట్రియమ్ - గచ్చిబౌలి 1.05,7.30	లక్ష్మీనరసింహ - మియాపూర్ 1.20,7.50,10.40
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 11.00,1.40,4.35,7.30,10.30	ఎస్‌2 నోవ - మల్లాపూర్ 11.50,7.00,10.10	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 1.20,4.20,7.40
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.50,7.30,10.30	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.45,1.45,4.45,7.45,10.45
షా షహెన్‌షా - చింతల్ 11.15,2.30,6.15,9.30	ఎం.పి మాల్ - కాచిగూడ 12.30,10.20	మూవీటైమ్ - అమీర్‌పేట 10.00,1.30,4.30,7.30,10.30
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.50,1.40,4.35,7.30,10.35	జిఎస్ఎమ్ - మదీనగూడ 12.25,3.30,6.35,9.40	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 10.30,1.30,4.30,7.30,10.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.50,7.00,10.10	నెక్లెస్ సత్వ - కవాడిగూడ 12.45,3.50,7.00,10.00	టివోలి - సికింద్రాబాద్ 10.30,1.50,4.50,7.50,10.45
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.25,1.05,7.40,10.50	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 12.35,3.40,6.45,9.50	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 2.10,7.45,10.35
ఆర్.కె. - బంజారాహిల్స్ 12.50,7.35,10.45	మంజీరమాల్ - కూకట్‌పల్లి 10.20,4.15,11.00	మూవీమ్యాక్స్ - మౌలాలి 10.30,1.30,4.30,7.45,10.45
	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.00,1.00,7.50	

ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.30,9.30	శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 11.15,6.15	మూవర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.15,2.15,6.15,9.15	మెట్రో 70 - బహదూర్‌పుర 11.30,2.30,6.30,9.30
[illegible] 70ఎంఎం - [illegible] 11.15,2.15,6.15,9.15	జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం 11.00,2.00,6.00,9.00	కృష్ణ 70 - [illegible] 11.00,2.00,6.00,9.00	వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00
అంజలి 70ఎంఎం - సికింద్రాబాద్ 11.15,2.15,6.15,9.15	శ్రీలక్ష్మి క.మం. ఎ/సి - [illegible] 11.30,2.30,6.30,9.30	శ్రీసాయిపూజ 70 - సూరారం 11.00,2.00,6.00,9.00	శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
[illegible] 70ఎంఎం - వనస్థలిపురం 11.00,2.15,6.00,9.15	[illegible] 11.00,2.00,6.00,9.00	మహాలక్ష్మి 70 - కొత్తపేట 11.15,2.30,6.15,9.45	సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
రంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	శ్రీదేవి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15	శ్రీ రమణ 35 - అంబర్‌పేట 11.15,2.15,6.15,9.15	మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
ఆరాధన 70ఎంఎం - తార్నాక 11.00,2.00,6.00,9.00	విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00	లక్ష్మి 70 ఎంఎం - శంషాబాద్ 11.30,2.30,6.00,9.00	ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

తండ్రిని రాయితో కొట్టి చంపిన కొడుకు


మృతిచెందిన కందళం లింగాచారి

గూడూరు(మహబూబాబాద్ జిల్లా), జనవరి 5 : ఆస్తి తగదాల విషయంలో తండ్రిని కుమారుడు రాయితో కొట్టి చంపిన ఘటన మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం తీగలవేణిలో శుక్రవారం చోటు చేసుకుంది. గూడూరు ఎస్సై రాణాప్రతాప్ తెలిపిన వివరాల ప్రకారం..

తీగలవేణి గ్రామానికి చెందిన కందళం దేవేంద్రమ్మ-లింగాచారి (70) దంపతులకు బ్రహ్మచారి, కృష్ణ, రమేష్ సంతానం. లింగాచారికి ఆరెకరాల వ్యవసాయ భూమి ఉంది. ముగ్గురు కుమారులకు సమానంగా ఆ భూమిని పంచి, ఇచ్చాడు. లింగాచారిలో వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో అర్చకుడిగా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. చిన్నకుమారుడు రమేష్ ఏం పనిచేయకుండా మద్యానికి బానిసై తండ్రి, సోదరులతో తరుచూ గొడవ పడుతుండేవాడు. మద్యం సేవించి వచ్చిన రమేష్ మద్యం మత్తులో లింగాచారి నిద్రిస్తుండగా రాయితో కొట్టి, చంపాడు. మృతుడికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు బ్రహ్మచారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాణాప్రతాప్ తెలిపారు.

నేడు, రేపు బ్రహ్మకుమారిల స్వర్ణోత్సవాలు

సుబేదారి, జనవరి 5: వరంగల్ కేంద్రంగా ఆధ్యాత్మిక సేవలు ప్రారంభించి 50 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా శని, ఆదివారం రెండు రోజుల పాటు బ్రహ్మకుమారీల ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో హనుమకొండ హంటర్‌రోడ్డులోని డి-కన్వెన్షన్ హాల్‌లో స్వర్ణోత్సవాలు నిర్వహించనున్నట్లు బ్రహ్మకుమారి శ్రీదేవి తెలిపారు. డి-కన్వెన్షన్ హాల్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీదేవి మాట్లాడుతూ.. ఈ స్వర్ణోత్సవాలకు ముఖ్య అతిథిగా మంత్రులు కొండా సురేఖ, సీతక్కలు హాజరవుతారని అలాగే ఉమ్మడి జిల్లాలో ఉన్న 12 నియోజకవర్గ ఎమ్మెల్యేలు పాల్గొంటారన్నారు. శనివారం ఉదయం అన్ని ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో ఒక కొత్త ఆరంభానికి సాకారాత్మక పరివర్తన అంశంపై ఆధ్యాత్మిక కార్యక్రమం, సాయంత్రం 4:30 గంటల నుంచి సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రముఖ వైద్య నిపుణుడు డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజుతో ఆరోగ్య ప్రసంగం, సామూహిక రాజయోగ ధ్యానం అనంతరం బహిరంగ సభ ఉంటుందన్నారు. 7వ తేదీ ఉదయం 6:30గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర నుంచి వచ్చే సుమారు 4 వేల మంది బ్రహ్మకుమారీల సభ్యులతో ఆధ్యాత్మిక సమావేశం, సేవలు అందించిన వారికి సత్కారాలు ఉంటాయని తెలిపారు.

పాలిటెక్నిక్ రెండో సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

సుబేదారి, జనవరి 5: ఐటీఐలో రెండేళ్ల వ్యవధిగల కోర్సుల్లో 60 శాతం మార్కులతో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు పాలిటెక్నిక్‌లో రెండో సంవత్సరంలో ప్రవేశం కోసం బ్రిడ్జి కోర్సుకు దరఖాస్తు చేసుకోవాలని వరంగల్ ప్రభుత్వ ఐటీఐ(బాలుర) ప్రిన్సిపాల్ ఎల్.జుమ్లానాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఈ నెల 31వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని జుమ్లా నాయక్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

బీకామ్ విద్యార్థులకు 3 మార్కులు

కేయూ క్యాంపస్, జనవరి 5: కాకతీయ యూనివర్సిటీ డిగ్రీ బీకామ్ మూడో ఏడాది ఐదో సెమిస్టర్ ప్రశ్నపత్రం ఈ-కామర్స్ సబ్జెక్టులో ఒకే ప్రశ్న రెండుదఫాలుగా వచ్చిన అంశాన్ని 'ఆంధ్రజ్యోతి' వెలికితీసిన నేపథ్యంలో వర్సిటీ పరీక్షల నియంత్రణాధికారులు స్పందించారు. డిగ్రీ ఈ- కామర్స్ పరీక్షలకు హాజరైన విద్యార్థులందరికీ తప్పుడు ప్రశ్నకు అదనంగా 3 మార్కులను కేటాయిస్తామని ప్రకటించారు. జరిగిన తప్పిదంపై సంబంధిత అధికారులపై చర్యలుంటాయని తెలిపారు.

గురుకులంలో ప్రవేశ పరీక్ష

హనుమకొండ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : దేవన్న పేట ప్రభుత్వ గురుకులంలో 2024-25 విద్యా సంవత్సరానికిగాను 5వ తరగతి (ఇంగ్లీష్ మీడియం) ప్రవేశాలకు ఫిబ్రవరి 11న ఉమ్మడి ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్టు టీటీడబ్ల్యుయూఆర్‌జెసీ (బాలికలు) హనుమకొండ ప్రిన్సిపాల్ ఆర్.విమల శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈవిద్యా సంవత్సరంలో (2023-24) 4వ తరగతి చదువుతున్న అర్హులైన వారు ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ (ఆర్ఎస్) కింద ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్‌లో ఈనెల 6వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

అంతా ఆయనే..

హాస్టల్స్ బిల్లుల చెల్లింపుల్లో ఎ.ఆర్. కిష్టయ్యపై పలు ఆరోపణలు

ఏసీబీ ట్రాప్‌తో బెంబేలెత్తుతున్న కేయూ ఉద్యోగులు

గతంలో పరీక్షల విభాగంపై పోలీసుల విచారణ

కేయూ క్యాంపస్, జనవరి 5: కాకతీయ యూనివర్సిటీలో ఏసీబీ దాడులతో అవినీతి ఉద్యోగుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. వర్సిటీ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో శుక్రవారం అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎస్.కిష్టయ్య పట్టుకోవడంతో వర్సిటీలో కలకలం రేగింది. గతంలో పరీక్షల విభాగంలో సర్టిఫికెట్ల జారీలో అక్రమాలు జరిగాయనే ఫిర్యాదులు పెద్ద ఎత్తున రాష్ట్ర ప్రభుత్వానికి అందాయి. దీంతో అప్పటి కాజీపేట ఏసీపీ కోయ ప్రవీణ్‌కుమార్ ప్రత్యేక విచారణ అధికారిగా నియమించి సర్టిఫికెట్ల జారీ, పరీక్షల విభాగంలో చోటు చేసుకున్న అక్రమాల దందాలను బయటికి తీశారు. తర్వాత అప్పటి పరీక్షల నియంత్రణాధికారులపై కేసులు నమోదు చేసిన విచారణ చేపట్టారు. అయితే అప్పటి కేసు అతీగతి లేకుండా పక్కన పెట్టారు. ఇదిలా ఉండగా, వర్సిటీలో తాజాగా పి.రాజేందర్ అనే పాలు, పెరుగు కాంట్రాక్టర్ ఫిర్యాదుతో ఏసీబీ పోలీసులు వలపన్ని కిష్టయ్యను పట్టుకున్నారు.

ఆది నుంచి వివాదాస్పదుడే..

ఏఆర్ కిష్టయ్య ఆది నుంచి వివాదాస్పదుడనే ఆరోపణలున్నాయి. సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్‌అండ్‌సైన్స్ కళాశాలలో ఎక్కువ కాలం అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహించారు. అక్కడ పలు అక్రమాలకు పాల్పడ్డారనే ఫిర్యాదులు రావడంతో వీసీ ప్రొఫెసర్ తాటికొండ రమేశ్ ఆదేశాల మేరకు అప్పటి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.వెంకట్రామిరెడ్డి ఇద్దరు అసిస్టెంట్ రిజిస్ట్రార్లతో విచారణ కమిటీని నియమించారు. అయితే విచారణ కమిటీ ఇప్పటి వరకు రిపోర్టు ఇవ్వలేదు.



అవినీతి ఆరోపణలపై కమిటీ విచారణను ఎదుర్కొంటున్న కిష్టయ్యను వర్సిటీలోని కీలకమైన పదవిలో నియమించి అవినీతికి ఊతం ఇచ్చారనే చర్చలు జరుగుగుతున్నాయి. ఈయన హాస్టల్స్ అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా, అడిట్ అధికారిగా రెండు పదవుల్లో కొనసాగుతున్నారు. హాస్టల్స్ కార్యాలయంలో బిల్లులను స్వయంగా తయారు చేసి, అయనే చెల్లించే వెలుసుబాటు ఉంది. అందుకే కాంట్రాక్టర్లను డబ్బులు అడిగారనే ఆరోపణలున్నాయి. ఒకే అధికారి బిల్లు రూపొందించే పదవిలో కొనసాగుతూ అదే బిల్లును చెల్లింపు చేసే అధికారం కల్పించడంతోనే అవినీతికి బీజం పడిందని తెలుస్తోంది.

ఫోన్ రికార్డులు లీక్

ఏబీసీ అధికారులకు చిక్కిన కేయూ అడిట్ ఆఫీసర్ కిష్టయ్య కాంట్రాక్టర్ పి.రాజేందర్‌తో జరిపిన ఫోన్ రికార్డులు వాట్సాప్ గ్రూపుల్లో చక్కర్లు కొడుతున్నాయి. కాంట్రాక్టర్ రాజేందర్‌తో పాటు ఇతర సరుకులు సరఫరా చేసే కాంట్రాక్టర్ల నుంచి లంచాలు ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఏసీబీ అధికారులకు కిష్టయ్య బాధితుడు ఫోన్ రికార్డులను కూడా అందచేశారు.

వర్సిటీ ఉద్యోగుల గుండెల్లో రైళ్లు

వర్సిటీలో కొందరు ఉద్యోగుల అవినీతికి అడ్డూ అదుపూ లేదు. నేరుగా కళాశాలల అధికారులు డబ్బులు వసూలు చేసుకుంటున్నారని తెలుస్తోంది. ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాల నుంచి వచ్చే కళాశాలల ప్రిన్సిపాల్‌తోపాటు ప్రయివేటు కళాశాలల యాజమాన్యాల నుంచి విచ్చలవిడిగా లంచాలు తింటున్నారనే ఆరోపణలున్నాయి. డబ్బులు చెల్లించని కళాశాలలకు నిబంధనల పేరుతో అనుమతులను అపేస్తారనే అపవాదులున్నాయి డబ్బులిస్తే అన్ని ఆల్‌రైట్ అనే చర్చ జరుగుతోంది. కళాశాలల తనిఖీల పేరుతో వర్సిటీ ఉన్నతాధికారులకు నచ్చిన అధికారులను బృందాలుగా ఏర్పాటు చేసుకుని వాటాలు పంచుకుంటున్నారని తెలుస్తోంది. పరీక్షల విభాగంలో విద్యార్థుల నుంచి సర్టిఫికెట్ల నుంచి మొదలుకుని ఇతర పనులన్నింటికీ డబ్బులు వసూలు చేస్తారని విద్యార్థులు ఆరోపిస్తున్నారు.


అందుబాటులో ఉండి సేవ చేస్తా..

నియోజకవర్గంలో ప్రతీ ఎకరాకు సాగు నీరు అందిస్తా.. : రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

ఎల్కతుర్తి, జనవరి 5: మంత్రి పదవి హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు తనకు ఇచ్చిన గౌరవమని, అన్ని వేళలా అందుబాటులో ఉంటూ సేవ చేసుకుంటానని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం ఎల్కతుర్తి మండల కేంద్రానికి మంత్రి పొన్నం మొదటి సారి రాగా, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో మండల కేంద్రానికి చేరుకున్నారు. బస్టాండ్ కూడలి వద్ద మంత్రికి పూలమాలలు వేసి బాణాసంచా పేల్చుతూ స్వాగతం పలికారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి రోడ్డుకు ఇరువైపులా ఉన్న చిరు వ్యాపారులను కలుస్తూ ఆప్యాయంగా పలకరించారు. మంత్రితో సెల్ఫీ తీసుకుంటూ ప్రజలు సందడి చేశారు. అనంతరం ఎస్ఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో గ్రామాల వారీగా కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.


ఎల్కతుర్తిలో కార్యకర్తలతో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ.. గ్రామాల్లో ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గ్రామాల్లో అనేక సమస్యలు నెలకొన్నాయన్నారు. వాటి పరిష్కారానికి గ్రామాల్లో ఎన్నికల సమయంలో ఏ విధంగా పర్యటించానో ఆదే విధంగా వచ్చి దశల వారీగా సమస్యలను పరిష్కరిస్తానన్నారు. హుస్నాబాద్ నియోజకపరిధిలో ఉన్న ప్రాజెక్టుల ద్వారా ప్రతీ ఎకరాకు సాగు నీరు అందించే విధంగా చర్యలు చేపడుతానని హామీ ఇచ్చారు. గౌరవెల్లి, వరద కాలువ ఫేస్ - 2, శ్రీరాం సాగర్, దేవాదుల కాలువల ద్వారా ఎంత వీలైతే అంత ఎక్కువగా సాగు నీరు అందించేందుకు కృషి చేస్తానన్నారు. గ్రామాల్లో అనారోగ్యం బారిన పడిన వ్యక్తులకు ఆస్పత్రుల్లో నాణ్యమైన చికిత్స అందించడానికి నియోజక వర్గంలో ప్రత్యేక వ్యక్తిని ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు. రోడ్లు, కుల సంఘాలు, తాగునీటి సమస్యలు, బస్సుల కొరత వంటి సమస్యల తీవ్రతను బట్టి పరిష్కారానికి ముందుకు తీసుకెళ్లుతానని హామీ ఇచ్చారు. భారీ మోజారిటీతో గెలిపించి తనకు రాష్ట్ర కేబినెట్‌లో స్థానం కలుగడానికి కృషి చేసిన ప్రజలందరికీ రుణపడి ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, టీపీసీసీ సభ్యులు బొమ్మనపెల్లి అశోక్‌రెడ్డి, సర్పంచ్‌లు చల్లా మల్లారెడ్డి, రవిందర్‌రెడ్డి, రాము, నాయకులు గొలి రాజేశ్వర్ రావు, సంతాజీ, రమేష్, అక్తర్, మహేందర్, శ్రీకాంత్, రాజు, నవీన్, సంపత్, గంగాధర్, శ్రీధర్, వెంకటేష్, స్వరూప, సుష్మ, తోకల శ్రీనివాస్, పున్నం పాల్గన్నారు.


మంత్రికి పూలమాల వేస్తున్న నాయకులు

వినతుల వెల్లువ

మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో దశాబ్ధాలుగా నెలకొన్న సమస్యలపై గ్రామస్థులు, కార్యకర్తలు వినతి పత్రాలను మంత్రి పొన్నం ప్రభాకర్‌కు అందజేశారు. గ్రామాల్లో రోడ్లు, కమ్యూనిటీ భవనాలు లేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని నాయకులు వాపోయారు. రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోపు జైపాల్‌రెడ్డి మంత్రికి వినతిపత్రాన్ని అందజేశారు. మండల కేంద్రంలో ప్రభుత్వ భూమిలో ఏర్పాటుచేసుకున్న నివాసాలకు విద్యుత్, డ్రెయినేజీ సౌకర్యం కల్పించాలని కాలనీవాసులు విన్నవించుకున్నారు. మోడల్ పాఠశాల విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలని పాఠశాల ఉపాధ్యాయులు వినతి పత్రాన్ని అందజేశారు.

పట్టణాభివృద్ధే లక్ష్యంగా పనిచేద్దాం

▸▸ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

భూపాలపల్లిటౌన్, జనవరి 5: భూపాలపల్లి పట్టణాభివృద్ధే లక్ష్యంగా అందరం కలిసికట్టుగా పనిచేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శుక్రవారం స్థానిక మునిసిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం లక్ష్యాలను చేధించాలన్నారు. ఈ సందర్భంగా సభాముఖంగా దానిని ఆమోదించారు. రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని తాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. పైపులైన్‌ల లీకేజీలను ఎప్పటికప్పుడు సరిచేయాలని ఆదేశించారు. కోతులు, కుక్కల బెడద ఉన్నందున వాటి నివారణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. పలువురు కౌన్సిలర్లు కాలనీలలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయారు. సమావేశంలో మునిసిపల్ కమిషనర్ అనిల్‌కుమార్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజా పాలన సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

కాటారం, జనవరి 5 : ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం అభయ హస్తంలో భాగంగా ఐదు గ్యారెంటీలను అమలు చేయడానికి ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరణ కోసం ఏర్పాటు చేసిన ప్రజా పాలన సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ పంతకాని సమ్మయ్య అన్నారు. శుక్రవారం కాటారం జీపీతో పాటు పలు జీపీల్లో జరుగుతున్న ప్రజా పాలన గ్రామసభలను ఎంపీపీ సందర్శించారు. వీటిలో పాల్గొన్న ఎంపీపీ మాట్లాడుతూ శనివారంతో దరఖాస్తుల స్వీకరణ ముగిసి ఆన్లైన్ నమోదు ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. ఐదు గ్యారెంటీలతో పాటు రేషన్‌కార్డులు, ఇతర సమస్యల కోసం దరఖాస్తులు చేసుకోవాలన్నారు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ నాలుగు నెలలకోసారి జరుగుతుందని, ప్రస్తుత సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని, గడువు ముగిసిన అనంతరం బాధపడి ప్రయోజనం లేదన్నారు. ఈ కార్యక్రమాల్లో మండల ప్రత్యేకాధికారి సంజీవరావు, ఎంపీడీవో శంకర్‌నాయక్, తహసీల్దార్ నాగరాజు, ఎంపీవో ఉపేంద్రయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ రమేష్, ఏఈ రాజశేఖర్, ఏవో రామకృష్ణ, ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్, సర్పంచులు జీపీ ప్రత్యేకాధికారులు జీపీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి సీతక్క



క్యాంపు కార్యాలయంలో ఎస్టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి సీతక్క

ములుగు కలెక్టరేట్, జనవరి 5 : ములుగులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎస్టీయూ జిల్లా శాఖ రూపొందించిన 2024 నూతన క్యాలెండర్‌ను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యాశాఖలో సమగ్ర శిక్ష పథకం కింద వివిధ దశల్లో పని చేస్తున్న ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ఈ విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళతానని అన్నారు. విద్యాశాఖలో అపరిష్కృతంగా ఉన్న అనేక సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం విద్యాశాఖ కార్యాలయంలో టేబుల్ క్యాలెండర్‌ను డీఈవో పాణిని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శిరుప సతీష్‌కుమార్, ఏళ్ల మధుసూదన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోలం కృష్ణయ్య, నాయకులు ఇనుగాల సూర్యనారాయణ, రాంపల్లి జయశ్రీ, బండారి జగదీశ్, కసన్ సింగ్, అజ్మీరా దశరథ్, జన్ను శ్యాంసన్, పోరిక మోహన్‌లాల్, రవి, హమీద్, విద్యాశాఖ కార్యాలయ కోఆర్డినేటర్లు అర్షం రాజు, రమాదేవి, సాంబయ్య, జిల్లా సైన్స్ అధికారి జయదేవ్, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

9న జిల్లా స్థాయి ఉపన్యాస పోటీలు

ములుగు కలెక్టరేట్, జనవరి 5: మై భారత్-వికసిత్ భారత్ 2047 అనే అంశంపై ఈ నెల 9న నెహ్రూ యువకేంద్రం వరంగల్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఉపన్యాస పోటీలు ములుగులోని మహర్షి డిగ్రీ, పీజీ కళాశాలలో నిర్వహించనున్నట్లు వరంగల్ యువజన అధికారి చింతల అన్వేష్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని 15 నుంచి 29 ఏళ్ల లోపు యువతీ, యువకులు పోటీల్లో పాల్గొనేందుకు అర్హులని, తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో పట్టు కలిగి ఉండాలని అన్నారు. ఆసక్తి ఉన్న యువతీ, యువకులు ఈ నెల 8న సాయంత్రం 5 గంటల లోపు ప్రోగ్రాం ఇన్‌చార్జి అధికారి ఎ.మధు (9948800522)ను సంప్రదించాలని ఆయన సూచించారు.

దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

▸▸ కలెక్టర్ భవేష్ మిశ్రా



భూపాలపల్లిలో మాట్లాడుతున్న కలెక్టర్ భవేష్ మిశ్రా



ములుగులో శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

భూపాలపల్లి కలెక్టరేట్, జనవరి 5 : ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా ప్రజా పాలన దరఖాస్తులను కట్టుదిట్టంగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశించారు. శుక్రవారం భూపాలపల్లి కలెక్టరేట్‌లో ప్రజా పాలన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదుపై డేటాఎంట్రీ ఆపరేటర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. జిల్లాలో ప్రజా పాలన దరఖాస్తులు 1.40 లక్షలు వస్తాయని, వాటిని ప్రభుత్వ ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో నమోదు చేయాలన్నారు. ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక పోర్టల్‌లో మండలాల వారీగా దరఖాస్తులను ఆన్‌లైన్ చేయాలన్నారు. దరఖాస్తుదారుల వివరాలను ఎటువంటి పొరపాటు లేకుండా ఆన్‌లైన్‌లో భద్రపర్చాలన్నారు. ఈ నెల 17లోగా ప్రజాపాలన.తెలంగాణ. జీవోవీ.ఇన్‌లో దరఖాస్తుదారుల వివరాలను నమోదు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో దరఖాస్తులను రిజెక్ట్ చేయడానికి వీలులేదని దరఖాస్తులు అసంపూర్ణంగా ఉంటే సంబంధిత తహసీల్దార్, ఎంపీడీవోలకు సమాచారం అందించాలన్నారు. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసినందుకు ప్రైవేటు ఆపరేటర్లకు దరఖాస్తుకు రూ.15, ప్రభుత్వ ఆపరేటర్లకు రూ.5 చెల్లించడం జరుగుతుందన్నారు. నూతన మండలం గోరికొత్తపల్లిలో ఉద్యోగుల సమస్య ఉన్నందున రేగొండ మండలంలో కలుపడం జరిగిందన్నారు. దరఖాస్తులను ఆన్‌లైన్ చేసిన అనంతరం గ్రామ పంచాయతీల్లో భద్రపర్చాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

పొరపాట్లు లేకుండా నమోదు చేయాలి

▸▸ కలెక్టర్ ఇలా త్రిపాఠి

ములుగు కలెక్టరేట్, జనవరి 5 : ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా ప్రజా పాలన దరఖాస్తులను ఎలాంటి పొరపాట్లు లేకుండా కట్టుదిట్టంగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం ములుగు కలెక్టరేట్ సమావేశ హాల్‌లో ప్రజా పాలన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసే అంశంపై డేటాఎంట్రీ ఆపరేటర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రజా పాలన కార్యక్రమం ద్వారా వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక పోర్టల్‌ను రూపొందించిందని చెప్పారు. మండలాల వారీగా వచ్చిన దరఖాస్తులను డేటాఎంట్రీ ఆపరేటర్లు ఆన్‌లైన్ ప్రజా పాలన వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని సూచించారు. అర్హులైన ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించేందుకు సదరు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం చాలా కీలకమని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే దిశగా డేటాఎంట్రీ ఆపరేటర్లు దరఖాస్తుదారుల వివరాలను ఎలాంటి పొరపాటు లేకుండా ఆన్‌లైన్‌లో భద్రపరచాలని అన్నారు. జనవరి 17వ తేదీ లోపు జిల్లాలో వచ్చిన ప్రజా పాలన దరఖాస్తులను పూర్తి స్థాయిలో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అన్నారు. వివరాలను నమోదు చేసే సమయంలో దరఖాస్తుదారుల వివరాలు అసంపూర్ణంగా ఉంటే వెంటనే సంబంధిత ఎంపీడీవో లేదా తహసీల్దార్‌కు సమాచారం అందించాలని, దరఖాస్తుదారుల నుంచి అసంపూర్ణంగా ఉన్న సమాచారం సేకరించి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు ప్రజా పాలన కార్యక్రమం ద్వారా 93వేల దరఖాస్తులు వచ్చాయని, కార్యక్రమం పూర్తయ్యే వరకు లక్షా 30వేల దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని అన్నారు. అనంతరం ములుగు జిల్లా ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ పూర్తి వివరాలపై ఆపరేటర్లకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు నాగపద్మజ, అల్లెం అప్పయ్య, శ్రీపతి, తహసీల్దార్ విజయభాస్కర్, డేటాఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

విద్యార్థినికి బంగారు పతకం

భూపాలపల్లిటౌన్, జనవరి 5: జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్‌లో ఇటీవల విడుదలైన ఎంబీఏ ఫలితాలలో భూపాలపల్లికి చెందిన విద్యార్థిని బెల్లం భార్గవి రెండు బంగారు పతకాలను సాధించారు. ఈ మేరకు హైదరాబాద్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆమెకు పతకాలను ఇస్రో చైర్మన్ శ్రీధర పనికెరసోమనాథ్, వైస్ చాన్స్‌లర్ నర్సింహారెడ్డి అందజేశారు. కాగా, బెల్లం తిరుపతి, సౌజన్యల మొదటి సంతానం భార్గవిది భూపాలపల్లి మండలంలోని వజినేపల్లి గ్రామం.

9 నుంచి మండల స్థాయి క్రికెట్ టోర్నీ

మంగపేట, జనవరి 5:మండలంలోని మల్లూరులో సూర్య యూత్ ఆధ్వర్యంలో మల్లూరు ప్రీమియర్ లీగ్ మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్స్ ఈ నెల 9 నుంచి 15వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు యూత్ నిర్వాహకులు పాండు, శశి, ప్రశాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంట్రీ ఫీజు రూ.1000 చెల్లించి జట్టు పేరు నమోదు చేసుకోవాలన్నారు. విజేతల్లో మొదటి బహుమతి రూ.10వేలు, రెండవ బహుమతికి రూ.5 వేలు, మూడవ బహుమతి రూ.3వేల నగదు అందజేయడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాల కోసం 6281583114, 9121701740, 9346571724 నంబర్లలో సంప్రదించాలని నిర్వాహకులు ఆ ప్రకటనలో కోరారు.

కస్తూర్బా హాస్టల్ తనిఖీ

మల్హర్, డిసెంబరు5: మండలంలోని దబ్బగట్టులోని కస్తూర్బా పాఠశాల, హాస్టల్‌ను శుక్రవారం సెక్టోరియల్ అధికారి కిషన్‌రావు తనిఖీ చేశారు. విద్యార్థినుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా.. అని అడిగారు. పాఠశాల, హాస్టల్‌లోని సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థినులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. అలాగే కొయ్యూర్‌లోని ఎమ్మార్సీ కార్యాలయాన్ని సందర్శించారు. ఎస్‌వో వెన్నెల, సీఆర్‌పీ సమ్మయ్య పాల్గొన్నారు.

శ్రీరాముడి అక్షింతల పంపిణీ

వెంకటాపూర్(రామప్ప), జనవరి 5: మండల కేంద్రంలోని సీతారామాంజనేయస్వామి దేవాలయంలో ఉన్న శ్రీరాముడి అక్షింతలను శుక్రవారం ఊరేగింపుగా డోలువాయిద్యాల నడుమ తీసుకొచ్చిన పూజారులు, భక్తులు ప్రజలకు పంపిణీ చేశారు. అయోధ్యలో రామచంద్రుడి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా ఆలయ కమిటీ దేశంలోని ప్రతి గ్రామానికి అక్షింతలను పంపిస్తున్న నేపథ్యంలో రామభక్తులందరూ అయోధ్య రాముడి అక్షింతలను భావితరాలకు తెలియజేసే విధంగా పూజలు జరిపించిఅక్షింతలను ఇంట్లో భద్రపరచుకోవాలని పూజారులు కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ మేడబోయిన అశోక్, ఆలయ కమిటీ చైర్మన్ నరెడ్ల భాస్కర్, పీఏసీఎస్ చైర్మన్ కాసర్ల కుమార్, అర్చకులు ముడుంబ రఘునాథచార్యులు, భజన మండలి సభ్యులు రమణారెడ్డి, పూర్ణేందర్, సురేష్, కోటి, గ్రామస్తులు పాల్గొన్నారు.

బంగారు పతకాలు సాధించిన విద్యార్థినులు

తాడ్వాయి, జనవరి 5: ముంబయిలో నిర్వహించిన రంగోత్సవ్ సెలబ్రేషన్స్ జాతీయ స్థాయి చిత్రకళా పోటీల్లో మండలంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు 8మంది ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించినట్లు హెచ్‌ఎం ఎల్.పద్మ తెలిపారు. శుక్రవారం పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కలరింగ్, కార్టూన్స్‌స్కెచింగ్, కొలాజ్,తంబ్ పెయింటింగ్, హ్యాండ్ రైటింగ్ తదితర విభాగాల్లో బి.మాధవి, ఎ.జ్యోత్స్న, కె.సింధు, అనానియా, సంజన, నదియా, ఎ.వెన్నెల, వై.నవ్య, సుస్మిత, జె.సోనిలు బంగారు పతకాలు సాధించడం అభినందనీయమని అన్నారు. డ్రాయింగ్ టీచర్ కొత్త రవీందర్ శిక్షణలో ప్రతి ఏడాది విద్యార్థినులు గీసిన చిత్రాలతో ఆర్ట్ గ్యాలరీ ఏర్పాటు చేసి చిత్రకళలో అవగాహన కల్పిస్తూ మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో పతకాలు, సర్టిఫికెట్లు సాధించడానికి కృషి చేస్తున్నారని తెలిపారు.

మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

ములుగు కలెక్టరేట్, జనవరి 5: మహిళా సాధికారత లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు రేగ కళ్యాణి అన్నారు. శుక్రవారం ములుగులో జరిగిన మహిళా కాంగ్రెస్ ముఖ్య నాయకురాళ్ల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం, మహాలక్ష్మి, గృహజ్యోతి పథకాలతో మహిళా సాధికారత కోసం కృషి చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ధనసరి సీతక్కకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. నిజమైన మహిళా సాధికారత కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, మహిళామణుల అభివృద్ధిని కాంక్షించి కాంగ్రెస్ పార్టీ మహిళల కోసం ఎన్నో వినూత్న పథకాలు మేనిఫెస్టోలో పొందుపరిచి ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజులకు సోనియాగాంధీ జన్మదినోత్సవం సందర్భంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం గొప్ప విషయమని అన్నారు. అనంతరం ఆమె బస్సులో ప్రయాణిస్తూ మహిళలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయాలి



డైరెక్టర్ అజయ్‌కు వినతిపత్రం ఇస్తున్న అసోసియేషన్ నాయకులు

గణపురం, జనవరి 5:మండలంలోని చెల్పూర్‌లో గల కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టు కాంట్రాక్టు పనుల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయాలని కాకతీయ షెడ్యూల్డ్ కులాల లేబర్ అసోసియేషన్ నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లోని విద్యుత్ సౌధ కార్యాలయంలో సివిల్ డైరెక్టర్ అజయ్‌కు ఆసంఘం గౌరవ అధ్యక్షుడు దూడపాక శంకర్, అధ్యక్షుడు అల్లూరి శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ పొనగంటి సతీష్‌లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కేటీపీపీ ప్రాజెక్టు ప్రారంభంలో ఇచ్చిన హామీలను, ప్రస్తుతం అవలంబిస్తున్న డైరెక్టర్ తీరును వివరించారు. ఫ్రీగా ఇస్తామని చెప్పిన యాష్ ఇప్పుడు టెండర్లు పిలిచి స్థానిక ఎస్సీ, ఎస్టీ కాంట్రాక్టర్లకు తీరని నష్టం చేస్తున్నారన్నారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకుండా కాంట్రాక్టు పనులు అప్పజెప్పుతున్నారని పేర్కొన్నట్లు తెలిపారు. జీవో 59 ప్రకార న్యాయం చేయాలని కోరామన్నారు.

ఆదివాసీలు పోరాటాలకు సిద్ధం కావాలి

▸▸ తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు అరుణ్‌కుమార్

తాడ్వాయి, జనవరి 5 : ఆదివాసీలు సంఘటితంగా పోరాటాలకు సిద్ధం కావాలని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వైపతి అరుణ్‌కుమార్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శుక్రవారం జిల్లా స్థాయి సమావేశం కోరగట్ల లక్ష్మణరావు అధ్యక్షతన జరగగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఆదివాసీ హక్కులు, చట్టాలు, సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానం, చారిత్రక పోరాటాలు, ఆదివాసీల అస్తిత్వంపై జ్ఞానం అందించనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో లంబాడీల సమస్యతో ఆదివాసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, లంబాడీల తొలగింపు దిశగా ఆదివాసీ పోరాట నిర్మాణం జరగాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఐటీడీఏల ద్వారానే ఉద్యోగ నియామకాలు జరగాలి కానీ టీఎస్‌పీఎస్సీ నేరుగా ఉద్యోగ భర్తీ ప్రక్రియ చేయడం ద్వారా జనరల్ రిజర్వేషన్‌తో ఆదివాసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో జీవో 317ను రద్దు చేయాలని, 29 శాఖల జీవోలకు చట్టం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ములుగు డివిజన్, తాడ్వాయి మండల కమిటీలను ఎన్నుకున్నారు.

ఈ సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి నల్లెబోయిన లక్ష్మణ్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల రవి, నాయకులు ఇర్ప ప్రభాకర్, సిద్దబోయిన కార్తీక్, అర్రెం నారాయణ, పాయం కోటేశ్వర్‌రావు, గౌరబోయిన మోహన్‌రావు, అన్నెబోయిన సాంబయ్య, చర్ప లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌తో జీవితాలను నాశనం చేసుకోవద్దు



భూపాలపల్లిలో ర్యాలీలో పాల్గొన్న అదనపు ఎస్పీ, పోలీసు అధికారులు



కాటారంలో ర్యాలీలో మాట్లాడుతున్న డీఎస్పీ రాంమోహన్‌రెడ్డి

▸▸ జిల్లా అదనపు ఎస్పీ నరేష్‌కుమార్

కృష్ణకాలనీ(భూపాలపల్లి), జనవరి 5: యువత డ్రగ్స్ బారిన పడి విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని జిల్లా అదనపు ఎస్పీ నరేష్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలి నుంచి కళాశాల, పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్ నుంచి గణేష్ చౌక్ మీదుగా తిరిగి అంబేద్కర్ సెంటర్ నుంచి జయశంకర్ విగ్రహం వరకు వెళ్లి తిరిగి అంబేద్కర్ కూడలిలో మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. విద్యార్థులు చెడు మార్గాలకు దూరంగా ఉండాలన్నారు. ఎక్కడైన డ్రగ్స్ విషయం తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. విద్యార్థులు తల్లిదండ్రుల కష్టాలను గుర్తు పెట్టుకొని క్రమ శిక్షణతో చదువుకుంటూ పాఠశాలకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో డీఎస్పీ రాములు, సీఐ రాంనర్సింహారెడ్డి, ఎస్సైలు సంధ్యారాణి, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

యువత మేలుకో.. మత్తు పదార్థాలు మానుకో..

కాటారం : యువత తలుచుకుంటే సాధించనిదేమి లేదని, మత్తు పదార్థాల వినియోగంతో దేశశక్తిని, యువతను నిర్వీర్యం చేస్తుందని.. యువత మేలుకో.. మత్తు పదార్థాలు మానుకో.. అంటూ కాటారం డీఎస్పీ గడ్డం రాంమోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్ వారోత్సవాలను పురస్కరించుకుని కళాశాలల విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పోలీస్ స్టేషన్ నుంచి మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వరకు ర్యాలీ చేపట్టి మానవహారం నిర్వహించారు. సీఐ పొన్నమనేని రంజిత్‌రావు, ఎస్సై మ్యాక అభినవ్ విద్యార్థులు, ప్రజలతో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డీఎస్పీ రాంమోహన్‌రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, గురుకులాల విద్యార్థులు పాల్గొన్నారు.

వనదేవతలను దర్శించుకున్న ఎస్పీ శబరీశ్



వనదేవతను దర్శించుకుంటున్న ఎస్పీ శబరీశ్

మేడారం, జనవరి 5 : జిల్లా ఎస్పీ డాక్టర్ పి.శబరీశ్ మేడారం సమ్మక్క-సారలమ్మలను శుక్రవారం దర్శించుకున్నారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం మేడారం వచ్చిన ఆయన వనదేవతల గద్దెలను దర్శించుకుని సంప్రదాయ మొక్కులు సమర్పించుకున్నారు. ఆయనకు పూజారులు స్వాగతం పలికారు. ఎస్పీ వెంట ములుగు డీఎస్పీ రవీందర్ తదితరులు ఉన్నారు.

పది ప్రత్యేక తరగతులను నిర్లక్ష్యం చేయొద్దు

ములుగు కలెక్టరేట్, జనవరి 5 : ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యంగా పదవ తరగతి ప్రత్యేక తరగతులను నిర్లక్ష్యం చేయకుండా ఉదయం, సాయంత్రం నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంతో పాటు మండలంలోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలను సందర్శించి ప్రత్యేక తరగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి ప్రత్యేక తరగతులను ఉదయం, సాయంత్రం తప్పకుండా నిర్వహించి విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. సిలబస్‌ను మళ్లీ పునఃశ్చరణ చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక తర్ఫీదు ఇవ్వాలన్నారు. ప్రతి పాఠశాల వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేసి జిల్లాను ముందు వరుసలో ఉంచాలని అన్నారు. కొన్ని పాఠశాలలు ప్రత్యేక తరగతుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్నట్లు, సమయ పాలన పాటించనట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. నిర్లక్ష్యం వహిస్తే ఆయా పాఠశాలలపై శాఖాపరమైన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు.

ఔషధాల విక్రయాల్లో నిబంధనలు పాటించాలి

ములుగు కలెక్టరేట్, జనవరి 5: జిల్లాలో ఔషధ నియంత్రణ శాఖ ద్వారా లైసెన్స్‌లు పొంది మెడికల్ షాపులు నిర్వహిస్తున్న వారు ఔషధాల విక్రయాల్లో నిర్దేశిత నిబంధనలు తప్పకుండా పాటించాలని జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పి.పావని అన్నారు. శుక్రవారం ఆమె ములుగులో జిల్లాలోని మెడికల్ షాపుల యజమానులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఔషధాల విక్రయాల బిల్లులను వినియోగదారులకు కచ్చితంగా అందించాలని, షెడ్యూల్ హెచ్ మందులను డాక్టర్ చిట్టీ లేకుండా విక్రయించవద్దని సూచించారు. మత్తు కలిగించే మందులను రిజిస్టర్ డాక్టర్ చిట్టీ లేకుండా ఇవ్వకూడదని సూచించారు. నార్కోటిక్ మందుల అమ్మకాల్లో నిబంధనలు పాటించాలన్నారు. మేడారం మహాజాతర సందర్భంగా ఇతర ప్రాంతాల నుంచి ములుగు జిల్లాకు వచ్చే భక్తులకు మందుల విక్రయాలు జరిపే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో లైసెన్స్‌లు లేకుండా మందుల విక్రయాలు జరుపకూడదని డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పావని ఆదేశించారు. సమావేశంలో జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ బాధ్యులు, మెడికల్ షాపుల యజమానులు పాల్గొన్నారు.

బొగత అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయండి

▸▸ వరంగల్ సర్కిల్ సీఎఫ్ శాంతారామ్



బొగత వద్ద అధికారులతో మాట్లాడుతున్న సీఎఫ్ శాంతారామ్

వాజేడు, జనవరి 5 : తెలంగాణ నయాగర బొగత జలపాతం అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని వరంగల్ సర్కిల్ సీఎఫ్ శాంతారామ్ అన్నారు. శుక్రవారం మండలంలోని చీకుపల్లి అటవీ ప్రాంతంలో ఉన్న బొగత జలపాతంను సందర్శించారు. మొదటిసారి వచ్చిన ఆయన జలపాతం విశేషాలను స్థానిక ఫారెస్టు అధికారులను అడిగి తెలుసుకున్నారు. జలపాతంకు జలాలు ఎక్కడి నుంచి వస్తాయి.. ఎప్పటి నుంచి జలపాతం వెలుగులోకి వచ్చిందని తెలుసుకున్నారు. ఇప్పటి వరకు జలపాతం వద్ద చేపట్టిన అభివృద్ధి పనులపై చర్చించారు. వచ్చే వర్షాకాలం నాటికి పూర్తి స్థాయిలో జలపాతంను అభివృద్ధి చేసి పర్యాటకులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు. జలపాతంకు వచ్చే ఆదాయం, ఖర్చు వివరాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. పర్యాటకులు అధికంగా వస్తున్న నేపథ్యంలో జలపాతంను సుందరంగా తీర్చిదిద్ది అన్ని విధాలా ఏర్పాట్లు చేస్తే పర్యాటకులు సంఖ్య మరింతగా పెరిగే ఆస్కారం ఉందని, ఆవిధంగా స్థానిక ఫారెస్టు అధికారులు ప్రణాళికలు తయారు చేసి నివేదికలు పంపించాలన్నారు. సుమారు గంటన్నర పాటు జలపాతం వద్ద గడిపిన సీఎఫ్ శాంతారామ్ అటవీ ప్రాంతంలో కలియతిరిగారు. ఆయన వెంట ఎఫ్‌డీవో అనూజ్ అగర్వాల్, ఎఫ్ఆర్‌వో చంద్రమౌళి, ఎఫ్ఎస్‌వో నారాయణ, ఎఫ్‌బీవోలు తదితరులు ఉన్నారు.

సింగరేణి క్యాలెండర్ ఆవిష్కరణ

కాకతీయఖని, జనవరి 5: నూతన సంవత్సరం సందర్భంగా సింగరేణి క్యాలెండర్‌ను జీఎం బళ్లారి శ్రీనివాసరావు శుక్రవారం ఆవిష్కరించారు. భూపాలపల్లిలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీఎం హాజరై 2024 సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సంవత్సరం ప్రతి ఒక్కరికి మంచి జరగాలని కోరారు. ఉద్యోగులు సంస్థ అభివృద్ధికి మరింతగా పాటుపడి సింగరేణి లాభాల బాటలో నడిపించాలని అన్నారు. కార్యక్రమంలో అధికారులు తుకారాం, సురేఖ, రామకృష్ణారెడ్డి, బాలరాజు, శ్యామ్‌ప్రసాద్, క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి పత్తి కొనుగోళ్లు బంద్

కాటారం, జనవరి 5: కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో రుద్ర జిన్నింగ్ మిల్లులో ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రంలో ఈ నెల 6 నుంచి 10వ తేదీ వరకు పత్తి కొనుగోళ్లు జరగవని ఏఎంసీ చైర్‌పర్సన్ పెండ్యాల మమత, కార్యదర్శి లా షరీఫ్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. సీసీఐ సెంటర్‌లో పత్తి నిల్వలు పెరిగి దిగుమతి చేయడానికి స్థలం లేనందున పత్తి జిన్నింగ్ చేసే నాలుగు రోజులు పత్తి కొనగోళ్లు నిలిపివేయనున్నట్లు సీసీఐ కేంద్రం ఇంచార్జి అభయ్‌ప్రతాప్ సింగ్ చెప్పారన్నారు. సీసీఐ సెంటర్‌లో యథావిధిగా 10వ తేదీ నుంచి పత్తి కొనుగోళ్లు జరుగుతాయన్నారు. రైతులు ఈ విషయాలను గమనించి ఏఎంసీ, సీసీఐ అధికారులకు సహకరించాలని చైర్‌పర్సన్, కార్యదర్శి కోరారు.

జాతీయ స్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు సతీష్ ఎంపిక

గణపురం, జనవరి 5 : జాతీయ స్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న కంచెర్ల సతీష్ ఎంపికయ్యారు. గత డిసెంబరు 23, 24, 25 తేదీల్లో మేడ్చల్ జిల్లాలోని మల్కాజ్‌గిరి హెచ్ఐఎల్ క్రీడా మైదానంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని విజయం సాధించినట్లు సతీష్ తెలిపారు. ఈ నెల 6 నుంచి 10వ తేదీ వరకు మహారాష్ట్రలో జరగబోయే జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. తన ఎంపికకు సహకరించిన బాల్‌బ్యాడ్మింటన్ అధ్యక్షుడు రవీందర్, జనరల్ సెక్రటరీ వీరన్న తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎంపీడీవో అంత్యక్రియల్లో పాల్గొన్న అధికారులు



నివాళులర్పిస్తున్న అధికారులు

మంగపేట, జనవరి 5: మంగపేట ఎంపీడీవోగా విధులు నిర్వహించిన కర్నాటి శ్రీధర్ ఈ నెల 3న హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో గుండెపోటుతో మృతి చెందిన విషయం విదితమే. ఎంపీడీవో అంత్యక్రియలు ఖమ్మం జిల్లా మధిరలో ఆయన స్వగృహంలో శుక్రవారం జరుగగా, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జడ్పీ సీఈవో ప్రసూనరాణి, ఎస్సీ కార్పొరేషన్ జిల్లా ఈడీ, మండల స్పెషల్ ఆఫీసర్ తుల రవి, మంగపేట తహసీల్దార్ వీరస్వామి, ఇన్‌చార్జి ఎంపీడీవో ఆలేటి సుదర్శన్, ఎంపీవో మమత, మంగపేట సహకార చైర్మన్ తోట రమేష్, మాజీ చైర్మన్ వల్లెపల్లి శివప్రసాద్, సహకార సంఘం డైరెక్టర్ కొడం బాలకృష్ణలు పాల్గొన్నారు. ఆయన పార్థివదేహంపై పుష్పగుచ్ఛం వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఎంపీడీవో అకాల మరణం చాలా బాధాకరమన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయం ఉద్యోగులు ప్రవీణ్‌కుమార్, ఎమ్మీ.ఇక్బాల్, సత్యనారాయణ, విజయ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.